నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,18 మార్చి 2025 8 పేజీలు

## రాష్ట్రపతి అల్పాహార విందుకు హాజరైన ఎంపీ మహేష్ కుమార్




**దిల్లీ/ ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు సహచర పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన పరిచయ కార్యక్రమంలో చేతులు జోడించి రాష్ట్రపతి ముర్ముకు నమస్కరించారు.

అనంతరం రాష్ట్రపతి ఇచ్చిన అల్పాహారం విందులో ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. చివరిగా రాష్ట్రపతి ముర్ముతో సహచర ఎంపీలతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి

### పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీలు 318 : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతోపాటు అర్జీలురీఓపెన్‌లేకుండా పరిష్కార చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ కార్యాలయం గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వోవి.విశ్వేశ్వర రావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులనుంచి అర్జీలు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. పిజిఆర్‌ఎస్‌లో 318 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పి-4 సర్వే,ఎంఎస్‌ఎంవి సర్వే నూరు శాతం పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని**-ద్వారకాతిరుమల మండలం పంగెడిగూడెంకు చెందిన వెలివల గోపి అర్జీనిస్తూ తమ కుమారుడు తమ ఆస్తులు స్వాధీనంచేసుకుని తనను ఏవిధంగా చూడటంలేదని అతనివల్ల ప్రాణహాని ఉందని తెలిపారు. పెదవేగి మండలం పినకడిమికి చెందిన తాటికొండ సాయిసంతోష్ కుమార్ అర్జీనిస్తూ శనివారపుపేట గ్రామపంచాయితీ పరిధిలో గవరవరంలో తమ భూమిని 22ఎ లిస్టులో పెట్టినందున దానిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లింగపాలెం మండలం యడవల్లి గ్రామానికి చెందిన గజ్జెల దుర్గారావు అర్జీనిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా తమఇల్లు పూర్తిగా కాలిపోయిందని, దీనిమూలంగా తమ పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, ఇతర డాక్యుమెంట్లు కూడా పూర్తిగా కాలిపోయాయన్నారు. ఈ పరిస్థితుల్లో తమకు ఇల్లు, ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

- తరువాయి 2లో..

## అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాకలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు,డ్వామాపిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, సంయుక్తంగా సోమవారం ప్రజలనుండి అర్జీలనుస్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛదివాస్' కార్యక్రమంలో భాగంగా గతశనివారం ముఖ్యమంత్రి తణుకు పర్యటనకార్యక్రమాన్నిఅధికారులు అందరూ ఎంతో కష్టపడిపనిచేసి విజయవంతం చేశారన్నారు.

**అందిన 271దరఖాస్తులలో ముఖ్యంగా -** భీమవరం పట్టణానికి చెందిన తిరుమణి నాగరాణి తాను అద్దె ఇంటిలో నివాసముంటున్నానని, పిల్లలతో చాలా ఇబ్బందులు పడుతున్నాని నాకు టిడ్కో ఇల్లు గాని, ఇంటి స్థలంగాని ఇప్పించాలని అర్జీలో కోరారు. గణపవరం మండలం సరిపల్లె గ్రామానికి చెందిన నంద్యాల రామలింగరాజు అర్జీని అందజేస్తూ చిన రామచంద్రపురం పరిధిలో ప్రభుత్వ భూమి కబ్జా చేసి అందులో భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపంనిర్మించి ఆదాయం పొందుతున్నారని, అన్యాక్రాంతమైన భూమి గణపవరం పంచాయతీకి అప్పగించాలని కోరారు. మొగల్తూరు మండలం కొత్తోట గ్రామానికి చెందిన కొప్పనాతి ఏడుకొండలు అర్జీనిస్తూ దిగమర్రు - లోసరి రోడ్డు విస్తరణలో మా భూమిని తీసుకున్నారని దానికి నష్టపరిహారంఇప్పించాలనికోరారు. అత్తిలి మండలం బల్లిపాడుకు చెందిన భాషాబత్తుల శ్రీనివాస్ తనకున్న 62 సెంట్లు భూమి ఆన్లైన్‌లో కనిపించడం లేదని,నా పేరు మీద సంబంధిత భూమి ఆన్లైన్‌లో నమోదు చేయాలని

- తరువాయి 2లో..

## ఏజెన్సీలో ఆసుపత్రులు బలోపేతం చేయండి

- గిరిజనులకు మెరుగైన వైద్యం అందించండి
- అసెంబ్లీలో సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** పోలవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాలలో వైద్య సేవలను పెంచి మంచి డాక్టర్లను నియమించి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శాసనసభ్యులు చిర్రి బాలరాజు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతిలోని అసెంబ్లీ సమావేశాలలో పోలవరం నియోజకవర్గంలో ఆసుపత్రుల పనితీరు, అందుతున్న వైద్యంపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బుట్టాయి గూడెం మండలంలో వైసీపీ ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారని, పూర్తి చేయకపోవడం దారుణమని అన్నారు. నియోజకవర్గ ముఖద్వారమైన కొయ్యలగూడెంలోని 30 పడకల ఆసుపత్రిని

- తరువాయి 2లో..



## కేంద్ర మంత్రి వర్మను పరామర్శించిన మంత్రి 'నిమ్మల'

### పార్లమెంట్ సమావేశాల్లో తన శాఖకు సంబంధించి సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి ఉండటంతో ఢిల్లీ వెళ్లిన కేంద్ర మంత్రి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను రాష్ట్రజలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు

- తరువాయి 2లో..

## ఏజెన్సీలో దొంగనోట్ల కలకలం?

### వేలేరుపాడులో వెలుగు చూసిన ఘటన!



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అతి మారుమూల మండలమైన వేలేరుపాడు ఏజెన్సీలో 500రూపాయల దొంగనోట్లు చెలామణి అవుతున్నాయి. తెలంగాణా రాష్ట్రం భద్రాచలం, సారపాక కేంద్రాలుగా ఈదొంగనోట్ల వ్యాపారం వేలేరుపాడు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతం శివకాశిపురంకు చెందిన ఓవ్యక్తి భద్రాచలం ప్రాంతంలో అక్కడి నకిలీ నోట్లు చలామణి చేస్తున్న వ్యక్తులతో చేతులు కలిపి మండలంలోని రేపాక గొమ్ము గ్రామానికి చెందిన తనదగ్గరి బంధువుకి దొంగనోట్లు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. సదరు వ్యక్తి తన అప్పు చెల్లించే క్రమంలో ఓవృద్ధురాలి చేతికి నకిలీ 500 రూపాయల దొంగనోట్లతో 2500 చెల్లించినట్లు తెలిసింది. ఆ అమాయక వృద్ధురాలు

- తరువాయి 2లో..

# టిడ్కో గృహాలను తక్షణం స్వాధీనం చేస్తారా? చేసుకోమంటారా?





**– ఉండి ఎమ్మెల్యే పేదల ఇళ్ళ తొలగింపు ఆపాలి**

**– సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** ఇళ్ళు, టిడ్కో ఇళ్ళు, ఇళ్ళ స్థలాల సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మహా ధర్నాకు తరలివచ్చిన వేలాదిమంది పేద ప్రజలు.జిల్లాలోఇళ్ళు, టిడ్కో ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, పట్టాలు సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. మార్చి 8 నుంచి 16వరకు సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద వేలాదిమందితో మహాధర్నా చేపట్టారు. జిల్లా నలుమూలల నుంచి అన్ని మండలాలు,పట్టణాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తొలుత సైకిల్ యాత్ర బృందం ధర్నా ప్రాంగణానికి చేరుకోగా సైకిల్ యాత్ర దళ నాయకులు, సీపీఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్, దళసభ్యుల్ని రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాస రావు రెడ్ టవల్స్ వేసి అభినందించారు.అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లా డుతూ రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్న ప్రముఖులు జిల్లాలోనే ఉన్నారన్నారు. ఉండి ఎమ్మెల్యే చాలా ప్రముఖుడని కానీ ఇల్లి కూలగొట్టడానికా ఓటు వేసింది అని అన్నారు. జిల్లాలో 20వేలు పైగా టిడ్కో ఇల్లు ఉన్నాయని కానీ వాటిలో ఎక్కడా కనీస సౌకర్యాలు లేవని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్వాధీనం చెయ్యకపోతే మేమే పేదలందరినీ తీసుకెళ్ళి స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందన్నారు.అనంతరం జిల్లాకార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ కాలనీలు ప్రతిపక్ష కాలనిలుగా మారుతున్నాయన్నారు. టిడ్కో ఇళ్ళను ఒక ప్రభుత్వం పట్టించుకోకపోతే, ఇప్పుడున్న కాలనీలను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు, కౌరు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు,పీవీ ప్రతాప్,జిల్లా కమిటీ సభ్యులు దూసి కళ్యాణి, పుగాకు పూర్ణ, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, జిల్లా నాయకులు కె.రాజా రామ్మోహన్ రాయ్, సీనియర్ నేత జుత్తిగ నరసింహా మూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు గారికి, జిల్లా హౌసింగ్ డి.ఇ.రమణకి సీపీఎం రాష్ట్ర, జిల్లా నేతలు వినతి పత్రం అందించారు. వాటి పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గారితో బాధితులు, సీపీఎం నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

## గాయపడిన జనసైనికుడకి రూ.20వేలు ఆర్థిక సహాయం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఈ నెల 14న పిఠాపురంలో జరిగినఆవిర్భావసభలో ప్రమాదవ శాత్తు గాయపడిన దండగర్ర జనసైనికుడు గాజుల నాగ వెంకట సురేష్‌కి ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే రోషన్ భేటీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్‌లో సోమవారం సాయంత్రం చింతలపూడి నియోజకవర్గ నాలుగు మండలాల రోడ్లు ,అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సమావేశమయ్యారు. సంబంధిత నివేదిక సమర్పించారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే ఘంట మురళీ రామకృష్ణ,మాజీ ఏయంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ,నాలుగు మండలాల సీనియర్ నాయకులు వున్నారు.

## ప్రశాంత వాతావరణంలో 10 పరీక్షలు

**– తొలిరోజు పరీక్షకు 91.60 శాతం మంది విద్యార్థుల హాజరు**

**– పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారం భమయిన నేపద్యంలో ఏలూరు అశోక్ నగర్ లోని కెపిడిటి పాఠశాల నందు పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ పరీక్షా కేంద్రంలో 192 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సివుండగా 100 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు 25,179 మంది విద్యార్థులకు గాను 23,064 మంది (91.60 %) శాతం విద్యార్థులు హాజరు కాగా 2,115 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. 54 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్లు తనిఖీ చేశాయన్నారు. పకడ్బందీగా పదోతరగతి పరీక్షలను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను, వైద్య శిబిరాన్ని పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన పదోతరగతి తెలుగు పరీక్షలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల తనిఖీలో భాగంగా డిస్ట్రిక్ట్ లెవెల్ అబ్జర్వర్ 09 పరీక్షా కేంద్రములు, డిఇఓ 06 పరీక్షా కేంద్రములు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ వారు 4 పరీక్షా కేంద్రములు మొత్తం 74 పరీక్షా కేంద్రములను తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు.

## గౌరీదేవి ఆలయ పునః ప్రారంభోత్సవం



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు వెలమపేటలోని గౌరీదేవి అమ్మవారి ఆలయ పునః ప్రారంభోత్సవ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ,పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ముందుగా ఆలయ కమిటీ సభ్యులు,కిలపర్తి వెంకటరావు,దాసరి అప్పన్న, దాసరి కృష్ణవేణి, వర్రీ వాసు గ్రామ పెద్దలు, ఇతర పార్టీల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ అమ్మవారిని దర్శించుకుని ఆలయానికి పాటుపడినటువంటి కమిటీ సభ్యులను అభినందించారు. గౌరీ దేవి అమ్మవారి ఆశీస్సులు పెంటపాడు గ్రామ ప్రజలకు,తాడేపల్లిగూడెం నియోజక వర్గం ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంప దలతో తులతూగేలా ఆ అమ్మవారు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మంచి నీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో సోమ వారం జిల్లా పంచాయతీ అధికారితో సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్పర్సన్ డీపీవోతో మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, మంచి నీటి చెరువులకు కాలువల నుండి నీటిని పూర్తి స్థాయిలో నింపుకొనే విధంగా పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సూచనలు చేయాలనీ తెలిపారు. పై విషయం పై డీపీవో స్పందిస్తూ ఇప్పటికే కార్యదర్శులకు అదేశాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి రోజు కార్యాలయం నకు పంచాయతీల నుండి నీటి మట్టం స్థాయి వివరాలు ప్రతిరోజు నివేదికలు పంపుచున్నారని తెలియజేశారు. జడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతు పారిశుధ్యంపై ప్రత్యక శ్రద్ద చూపాలని ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి

మొదటిపేజి తరువాయి

నూజివీడు మండలం సీతారాంపురానికి చెందిన కన్నికంటి విజయభారతి అర్జీనిస్తూ పోలవరం కాలువ త్రవ్వకంలో తాము నివాసగృహం,భూమిని కోల్పోయామని ఈ దృష్ట్యా ఇల్లు, ఇంటిస్థలం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మొదటిపేజి తరువాయి

కోరారు. కాళ్ళ మండలం వేంపాడు గ్రామానికి చెందినదాసరిసువర్ణ ఆర్జినిస్తూ నా అల్లుడు కూతురు నా సొంత ఇంటి దస్తావేజులు తీసుకొని తిరిగి ఇవ్వకుండా అడిగితే నాపై దౌర్జన్యం చేస్తున్నారని, దయచేసి నాఇంటిదస్తావేజులు ఇప్పించాలని కోరారు. అత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామానికి చెందిన అందే సుబ్రహ్మణ్యం అర్జీనిస్తూ పంచాయతీకి సంబంధించిన 21 సెంట్లు భూమి కబ్జాకు గురైందని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ స్థలాన్ని తిరిగి పంచాయతీకి అప్పగించాలని కోరారు. అత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామానికి చెందిన ఆకుమర్తి సత్యనారాయణ అర్జీని ఇస్తూ ప్రస్తుతం ఉన్న గ్రామంలో ఉన్న స్మశాన వాటిక అవసరాలకు సరిపోవడం లేదని, స్మశాన వాటికకు అదనపు స్థలం కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు,గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆసుపత్రులు బలోపేతం చేయండి

మొదటిపేజి తరువాయి

6 పడకల ఆసుపత్రిగా మార్చారని ఆరోపించారు. ఇక్కడ 30 పడకల ఆసుపత్రిని పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే టీ నర్సాపురం మండలంలోని ఆసుపత్రి భవనం బేస్మెంట్ స్థాయిలోనే నిలిచిపోయిందని అన్నారు. వైద్యసేవలు మరింత పెంచాలని సూచించారు.నియోజకవర్గం మొత్తం గిరిజనులతో ఉండటంతో ఉన్నవారితో పాటు మంచి వైద్యులను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పీకర్ ద్వారా సంబంధిత శాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి నాయకుడు పరిపాలనలో నియోజకవర్గం అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యం కూడా మెరుగుపడి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం పోలవరం అని చెప్పుకునే స్థాయికి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

## కేంద్ర మంత్రి వర్మను పరామర్శించిన మంత్రి 'నిమ్మల'

మొదటిపేజి తరువాయి

పరామర్శించారు. భీమవరంలోని భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం వద్ద ఆయన్ని కలిసి కారు ప్రమాదం జరిగిన తీరును ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి వర్మను పరామర్శించిన వారిలో ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు చెల్లం ఆనంద ప్రకాష్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ మంతెన యోగేంద్ర బాబు,డిటిడిసి బాబు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఐనంపూడిశ్రీదేవి, పెద్ద సంఖ్యలు శ్రేయోభిలాషులు, కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.డాక్టర్లు తగిన విశ్రాంతి అవసర మని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు సూచించినప్పటికీ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖకు సంబంధించి సభ్యుల ప్రశ్నలకు మంత్రిగా తాను సమాధానం చెప్పవలసి ఉండటంతో శ్రీనివాస వర్మ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు.

## ఏజెన్సీలో దొంగనోట్ల కలకలం?

మొదటిపేజి తరువాయి

తనఅవసరాల నిమిత్తం వేలేరుపాడు లోని వైన్స్ షాపులో చెలామణి చేసే ప్రయత్నంలో వైన్స్ షాపు సిబ్బంది వృద్ధురాలు ఇచ్చిన 500 రూపాయల నోట్లు నకిలీవి అని తేల్చారు.దీంతో ఖంగుతిన్న వృద్ధురాలు తనగోడువిలేఖర్ల ముందు వెళ్ళబుచ్చుకుంది.వైన్స్ షాపు వద్ద నకిలీ నాలుగు 500 రూపాయల నోట్లు వదిలి పెట్టీ విలేఖర్లకు ఒక్క 500 రూపాయల నోటు బహిర్గతం చేయ గల్గింది.తనకు జరిగిన అన్యాయంపై నోరెళ్ళ బెట్టిన అమాయక వృద్ధురాలు లబోదిబో మంటోంది. అయితే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. కాగా నకిలీ కి,అసలు 500 నోటుకు తేడా లేకుండా ముద్రించి మార్కెట్లో చెలామణి చేయడం శోచనీయం.

# ఉద్యోగాలైనా ఇవ్వండి - లేదా నిరుద్యోగ భృతి చెల్లించండి

**- కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ ధర్నా**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలైన ఇవ్వండి లేదా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అయిన అమలు చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది.అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేము రాగానే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికి 9 మాసాలు కావస్తున్నా మొదటి సంతకం డీ.ఎస్.సి ఫైల్ పై పెట్టిన ఇప్పటికీ ఒక్క ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేయలేదని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనెంట్ కమిటీ మెంబర్ కురెళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ ఏలూరు పట్టణంలో జూట్ మిల్ మూత పడిందని, కొత్తూరు జూట్ మిల్ ని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చింతలపూడి ప్రాంతంలో ఉన్న బొగ్గు నిల్వలను వెలికి తీసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు భజంత్రి శ్రీనివాస్, ఉప్పులూరి హేమ శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, కోశాధికారి ఎం.క్రాంత్ కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కంభం ప్రసన్నకుమార్,దాసరి కిషోర్, విజయ శేఖర్, పిట్టా చందు, వై.ప్రసాద్, తొర్లపాటి అంబేద్కర్, ముల్లగిరి నాని, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ.1కోటి 75లక్షలు





**ద్వారకా తిరుమల,మేజర్న్యూస్:** శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీ లెక్కింపు సోమవారం ఉదయం ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో దేవాలయ ఈ వో సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 18 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపులో శ్రీ వారికి నగదు రూపేణ రూ1,75,65, 133లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి తెలిపారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 137 గ్రాముల బంగారం,3-130 కేజీల వెండి లభించినట్లు ఈ ఓ పేర్కొన్నారు. పాత నోట్లు 500(13),1000(5),2000(3), అలాగే 15 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ క్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, ఆలయసిబ్బంది, భక్తులు,సేవకులు, పాల్గొన్నారు.

## ఎండిన వరి చేలను పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మండలం మల్కాపురం గ్రామంలో సాగునీరు అందక వరి చేలు ఎండిపోయాయనే సమాచారం తెలుసుకుని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎండిన వరి చేలను రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ఎవరు అధైర్య పడకండి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాపురంలోని రైతులు రబీసీజన్ కోసం వేసుకున్నటువంటి దాదాపు 50 ఎకరాల వరి పంటకు ధవళేశ్వరం ఆనకట్ట నుంచి వచ్చే సాగునీరు అందలేదని,దీని ప్రభావంతో వరి చేలు ఎండి పోవటం బాధాకరం అని తెలిపారు. అయితే గత ఐదేళ్ల వైసిపి అస్తవ్యస్త పాలన లో కనీసం తూములు మరమ్మతులు గాని కాలవల ప్రక్షాళనలు చేపట్టకపోవడం వల్ల ధవళేశ్వరం నుంచి వచ్చే నీటికి టెయిల్ ఎండ్లో ఉన్నటువంటి ఈమల్కాపురం గ్రామానికి సాగునీరు అందక రబిలో వేసినటువంటి వరి చేలు ఎండిపోవడం జరిగిందని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు పక్షపాతిగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నేతల రవి సహ పలువురు కూటమి నాయకులు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలు



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా లో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలు అందచేసిన జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్. జిల్లా హోంగార్డు ఆర్గనైజేషన్లో సేవలందిస్తూ పరమపదించిన హోంగార్డుల కుటుంబాలను ఆదుకునేలా, వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను సోమవారం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా, హోంగార్డు 916 సేలం దుర్గాప్రసాద్ సతీమణి సేలం దుర్గకు, హోంగార్డ్ 653 పెదపాటి సత్యనారాయణ భార్య పి. అనితకు, హోంగార్డ్ 841 వి.ఎం.ఎం.కిషోర్ బాబు కుమారుడు నిఖిల్ సాయికుమార్ లకు హోంగార్డ్ నియామక పత్రాలను అంద చేసిన జిల్లా ఎస్పీ. ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీస్ యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారి కుటుంబ సభ్యులకు అన్ని లభ్యమయ్యే ప్రయోజనాలను ఇప్పటికే అంద చేశామని తెలిపారు.హోంగార్డ్ డిపార్ట్మెంట్లో పనిచేసే ప్రతి ఒక్కరు భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో సేవలు అందించాలని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

## 20న జరిగే కోకో రైతుల సదస్సును జయప్రదం చేయండి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు పెదవేగి మండలం విజయరాయిలో జరుగుతున్న కోకో రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కోకో రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన పెదవేగి మండలం విజయరాయి, గాంధీనగర్ సీతారామ కళ్యాణ మండపంలో కోకో రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తు న్నామని చెప్పారు. ఈ సదస్సుకు రైతు సంఘాల రాష్ట్ర నాయకులను, ఏలూరు జిల్లాతో పాటు కోకో సాగు జరుగుతున్న తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ,కాకినాడ, అనకా పల్లి,శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుండి కోకో రైతులను ఆహ్వాని స్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య, పి.నరేష్, జాస్తి కాశీ బాబు,టి. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంటపాడు ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ ఛైర్పర్సన్ ఘంటా పద్మ శ్రీ. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టీ,పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయ పరిసరాల పరిశుభ్రతగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ పిఆర్ సి ఏర్పాటు చేయాలి

**- పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి**
**- జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం**



**భీమవరం,మేజర్ న్యూస్ :** పాత పిఆర్ సి కాల పరిమితి ముగిసినందున 12వ పిఆర్సిని వెంటనే ఏర్పాటు చేయాలని పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది ఆ మేరకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి సోమవారం కలెక్టరేట్లో వినతిపత్రం అందించింది 1-07-2023 నుండి పిఆర్సి కమీషన్ ఏర్పాటు చేయవలసియున్నదని.కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదని. వెంటనే పిఆర్సి ఏర్పాటు చేసి కమీషనర్ ను నియమించి ఐఆర్ ప్రకటించాలని, తమకు రావలసిన డిఆర్. బకాయిలు, పిఆర్సి బకాయిలు వెంటనే మంజూరు చేయాలని వాటి సొమ్ము తీసుకోకుండానే చాలా మంది పెన్షనర్స్ మరణిస్తున్నారని తెలిపారు. ఆర్థిక వెసులుబాటులేకచాలా మంది వైద్య చికిత్సలు చేయించుకోలేక పోతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకొని ఈ హెచ్ ఎస్ కార్డుపై నగదు రహిత వైద్యం పూర్తి స్థాయిలో అందేలా చూడమని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగిరాజు సత్య నారాయణ రాజు, జిల్లా కోశాధికారి బివి రవిప్రసాద్, భీమవరంయూనిట్ అధ్యక్షులు ఎన్ఎస్ఎస్పాల్ ,ప్రధాన కార్యదర్శి పి.సీతారామరాజు, కార్యవర్గ సభ్యులు అప్పన సత్యనారాయణ ,పి.రామకృష్ణంరాజు,కేవీ కృష్ణయ్య, ఎస్వీ సోమరాజు,సిహెచ్ రామారావు హెచ్.వెంకట్రావు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**భీమడోలు, మేజర్‌న్యూస్ :** మహిళలకు స్వయం ఉపాధి, కుట్టు శిక్షణ కోసం ప్రత్యేకించిన ఉచిత కుట్టు మిషన్ పంపిణీ పథకం సేవలను వినియోగించుకోవాలని, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు ఐకెపి కార్యాలయంలో వివిధ అంశాలపై స్వయం సహాయక సంఘ సభ్యులతో మండల స్థాయి అధికారులు సోమవారం సాయంత్రం సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, కుట్టు శిక్షణ, దాని ద్వారా స్వయం ఉపాధి కల్పించుకునే ఆసక్తిగల బిసి మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు పథకాన్ని ప్రత్యేకించారన్నారు. వారి ఆసక్తి మేరకు ఒక్కొక్క నియోజకవర్గ పరిధిలో మూడు వేల నుంచి లక్ష మంది వరకు మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, వారికి ప్రభుత్వ పరంగా ఉచితంగా కుట్టు మిషన్లను ప్రభుత్వం అందజేయనుందన్నారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఈనెల 22వ తేదీలోగా గ్రామ సచివాలయాలద్వారా దరఖాస్తుచేసుకోవాలని సూచించారు.

కుట్టు శిక్షణా తరగతులకు 75శాతం హాజరు అయినవారికి మాత్రమే ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ జరుగుతుంది అన్నారు. ఇదేవిధంగా వివిధ దశలలో నిర్మాణాలు ఉన్న గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులను చైతన్యపరిచేందుకు ప్రభుత్వం నిర్ణీత గడువులోగా వారు నిర్మాణాలను పూర్తి చేసుకుంటే అదనపు ఆర్థిక ప్రయోజనాలు గృహ నిర్మాణ సంస్థ అందజేయనుందని తెలిపారు. దీనిపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని స్వయం సహాయక సంఘ సభ్యులను కోరారు. గృహ నిర్మాణ సంస్థ సహాయ ఇంజనీర్ సదరు పథకం వివరాలను తెలియజేశారు. వయోజన విద్య సహాయ సంచాలకులు సత్యనారాయణ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘ సభ్యులను తాము నిర్వహిస్తున్న కార్యకలాపాలు, ఇతర అంశాలు పట్ల అవగాహన ఆసక్తి కనపరిచేందుకు. ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన శిక్షణా తరగతులలో సుమారు 250 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు డిజిటల్ ఫంక్షనింగ్, ఫైనాన్షియల్ ఫంక్షనింగ్. ఇతర అంశాలలో శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. వీరికి ఈనెల 23వ తేదీన భీమడోలు మండలంలోని 8 పరీక్ష కేంద్రాల్లో తాము శిక్షణ పొందిన అంశాలపై చదవటం ,రాయటం, గణితం అంశాలపై పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ల ప్రధానం చేస్తామన్నారు. వీరి కోసం 23వ తేదీన. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షా కేంద్రాల్లో పని చేస్తాయని, పరీక్షలకు హాజరయ్యే స్వయం సహాయక సంఘ సభ్యులు తమకు అనువైన మూడు గంటల సమయంలో పరీక్షలను రాయవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి భీమడోలు ఎపిఎం. రత్నకుమారి, భీమడోలుమండల విద్యాధికారి నెంబర్ 2 భాస్కర కుమార్, ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ భీమడోలు పర్యవేక్షకులు. హాజరయ్యారు.

# మహిళలు అభివృద్ధి పథంలో పయనించాలి





**– మోస్ట్ రెవ.డా. జయరావు పొలిమేర,రెవ.ఫా టి.ఇమ్మాన్‌యేల్**

**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** కామవరపుకోట గ్రామంలో రోమన్ కథోలిక దేవాలయం నందు ఉమన్ కమిషన్ ఆద్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. మహిళా సాధికారత పై అవగాహన సదస్సు విమెన్ డిస్ట్రిక్ట్ కమిషన్ ఇంఛార్జ్ శారద తెలిపారు.మహిళలు ఒక గృహిణిగా, నాయకురాలుగా అధికారిగా ఎదగాలని పిలుపునిస్తూ మహిళలను అభినందించారు. ఏలూరు సోషల్ సర్విస్ సెంటర్ డైరెక్టర్ రెవ.ఫా టి.ఇమ్మాన్‌యేల్ మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే మహిళలు ఇంట్లో ,బడిలో,సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని,ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని తెలియచేసారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మేత్రాసన పీఠాధిపతులు మోస్ట్ రెవ.డా. జయరావు పొలిమేర దివ్య ఆశీస్సులతో పాటుగా మహిళల తనకున్న శక్తి ,బాధ్యత సమాజానికి ముఖ్యమని అన్నారు. అలాగే మహిళలు లేని రంగమంటూ లేదని, ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు ఎదగాలని కోరుతూ, దీవిస్తూ వారిని సన్మానించారు. విశిష్ట అతిథులు,శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ సందేశంతో పీఠాధిపతులను, తదితర గురువులను అభినందిస్తూ మహిళా సాధికా రత రంగాన్ని అభివృద్ధి పరిచే మార్గంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గురువులు రెవ.ఫా.బి.వి.ప్రసాద్ ,పీటర్ ప్రసాద్‌ని అబినందిస్తూ కృతజ్ఞతలు తెలియచేసారు.

# పోలీసు శాఖకు డ్రోన్ అందజేసిన శ్రీ సర్వారాయ షుగర్స్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ శాఖకు శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్,బాట్లింగ్ యూనిట్ (కోకాకోలా) ఫ్యాక్టరీ మేనేజర్ జివివి సత్యనారాయణ గోపాలపురం,పి కన్నపురం.ఎన్ శ్రీనువాసు, క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ సహకారంతో డ్రోన్ ను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్‌కి అంద చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్న నేపథ్యంలో కోకో కోల బాటిలింగ్ యూనిట్ యాజమాన్యం సౌజన్యంతో డ్రోన్‌ని పోలీస్ యంత్రాంగానికి అంద చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల శాంతి, భద్రత పరిరక్షణ కోసం పోలీసులు అహర్నిశలు సేవలందిస్తుండగా, ప్రభుత్వ సహాయంతో పాటు ప్రజల మద్దతు కూడా లభించడం ఎంతో ప్రోత్సాహకరమైన అంశం అని పేర్కొన్నారు. పోలీస్ శాఖకు ప్రజల సహకారం లభించడం ఆనందించదగిన విషయం అని, డ్రోన్ ను పోలీస్ శాఖకు అందజేయడానికి కృషి చేసిన డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జే విల్సన్,సహకరించిన అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ డ్రోన్ ఆధునిక ట్రాఫిక్ పర్యవేక్షణ,గస్తీ,అత్యవసర పరిస్థితుల్లో అత్యంత ఉపయోగపడుతుందని, భద్రతా చర్యలను మరింత సమర్థంగా అమలు చేయడానికి ఇది పోలీస్ శాఖకు సహాయపడుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలోడిఎస్పీ డి శ్రావణ్ కుమార్,భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జే. విల్సన్, ఎస్ఐ సుదీర్ బాబు,కోకో కోలా బాటిలింగ్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత రంగానికి 2వేల కోట్ల రూపాయలు కేటాయించాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి 2వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి జిల్లాకలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడుపు కన్నయ్య మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై జరీ,పట్టు రసాయనపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాలను చేనేత మగ్గాలపై నే తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు కేటాయిస్తున్న డ్రెస్ కోడ్ లకు చేనేత వస్త్రాలనే ఉపయోగించాలని ఆయన కోరారు. చేనేత సొసైటీలకు బకాయి పడ్డ 172 కోట్ల రూపాయలను ప్రభుత్వమే చెల్లించాలని, చేనేత సొసైటీలకు ప్రజాస్వామ్య పరిధిలో ఎన్నికలు నిర్వహించాలని కన్నయ్య డిమాండ్ చేశారు. చేనేత మగ్గం ఉన్న వారికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు డేగా ప్రభాకర్,మన్నవ కృష్ణ చైతన్య, ఆర్ లక్ష్మణ్ రావు చేనేత కార్మికులనాయకులు బి రామకృష్ణ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలు చక్రాల వద్ద చెలరేగిన మంటలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ముంబై నుంచి భువనేశ్వర్ వెళుతున్న కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలు చక్రాల వద్ద సోమవారం మంటలు వచ్చాయి. దెందులూరు మండలం దెందులూరు –సీతంపేట ఈ సంఘటన చోటుచేసుకుంది. ట్రైను ఇంజన్ నుంచి మూడవ బోగి వద్ద చక్రాల వద్ద మంటలు చెలరేగాయి. దీనిని గమనించిన రైల్వే సిబ్బంది రైలును ఉదయం 11 గంటల 22 నిమిషాల సమయంలో నిలిపివేశారు. మంటలు ఆర్పారు. మరమ్మతులు చేశారు. అనంతరం 20 నిమిషాల తర్వాత ఉదయం 11 గంటల 42 నిమిషాల సమయంలో తిరిగి రైలు తన ప్రయాణాన్ని కొనసాగించింది.

## పిసా చట్టంపై శిక్షణ తరగతులు ప్రారంభం





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** ప్రజా ప్రతినిధులు అధికారులు పీసా చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని ఏపీ ఎస్ ఐ ఆర్ డి జాయింట్ డైరెక్టర్ జె రామనాథం పేర్కొన్నారు. సోమవారం జీలుగుమిల్లిలోని ఎంపీడీవో కార్యాలయం హాల్ నందు పీసా చట్టంపై శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈనెల 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు పీసా చట్టంపై శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కొత్తగా ఎన్నుకున్న పీసా చట్టంపై అధ్యక్ష కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, స్వయం సహాయక సంఘాల లీడర్లు, సచివాలయ సిబ్బంది చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ఈ శిక్షణ తరగతులకు డిటిఎమ్ ప్రసంగి రాజు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీపీ కోర్స పోచమ్మ, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఈ ఓ పి ఆర్ డి నిఖిల్ మధు చరణ్, సర్పంచులు, అధికారులు పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# 21 నుండి నరసాపురంలో హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో

**– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** న్యూఢిల్లీ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్స్ వారి ఆధ్వర్యంలో నరసాపురంలో నిర్వహించనున్న "హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో" గోడ పత్రికను సోమవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత యాజమాన్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వివిధ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు, వస్త్ర ప్రదర్శనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ నెల 21 నుండి 25 వరకు ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నరసాపురం రుస్తుంబాధ కొత్త కాలవ రోడ్డులోని ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్ నందు "హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో" ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎక్స్ పో నందు భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన హ్యాండీక్రాఫ్ట్స్, ఫ్యాషన్ జ్యుయలరీ, గృహోపకరణములు, హోమ్ ఫర్నిషింగ్, లేసు ఉత్పత్తులు, కలంకారీ శారీస్, ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగ్స్, రెడీమేడ్ వస్త్రాలు, తదితర వస్తువుల ప్రదర్శన, అమ్మకం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గోడపత్రిక ఆవిష్కరణలో ఇంటర్నేషనల్ లెస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను తులసి, లేస్ ఎక్సపోర్టర్స్ తాతాజీ, కలవకొలను రాజీవ్, ఏ.బాబు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. దీనిలో భాగంగానే అవసరమైన ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఏలూరు 4, 5 డివిజన్‌ల పరిధిలోని నాగేంద్రకాలనీ ఐబిఎమ్ చర్చి నుండి ఆంజనేయస్వామి గుడి రోడ్డు వరకు మున్సిపల్ కార్పొరేషన్ 15వ ఆర్థిక సంఘం నిధులు 29లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ శంకుస్థాపన చేశారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం వారు శిలాఫలకాన్ని ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో నిలిచి వారి సమస్యలు తీర్చాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు.నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు అమరావతి అశోక్, రెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనివార్యమైతే బ్యాంకింగ్ పరిశ్రమను స్తంభింప చేస్తాం

**– ఏబిఈఈఏ నేషనల్ కౌన్సిల్ సభ్యులు టి వి సూర్యనారాయణ**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనివార్యమైతే బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ స్తంభింప చేస్తామని ఏఐబి ఈ ఏ జాతీయ నాయకులు టి వి సూర్యనారాయణ హెచ్చరించారు.సోమవారం ఎస్‌బిఐ మార్కెట్ యార్డ్ శాఖ ఏర్పాటు చెసిన యూ ఎఫ్‌బి యూ సమావేశంలో వారు ముఖ్యవక్తగా మాట్లాడారు. బ్యాంకు యూనియన్ల డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని 5 రోజుల పని దినాలు అమలు పరచాలని బ్యాంకుల్లో రిక్రూట్ మెంట్ చేపట్టాలని లేడీస్ స్టాఫ్ కు రక్షణ కల్పించాలని సూచించారు. తాత్కాలిక స్వీపర్ల ను పర్మినెంట్ చేయాలనీ బాంక్ ల్లో పెన్షన్ రివిజన్ జరపాలని 12 డిమాండ్స్‌తో బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సమ్మెను ఐబిఏ, ప్రభుత్వము సమస్యల పరిష్కారం ద్వారా నివారించాలని ఆయన కోరారు. ఎస్ బి ఐ అధికారుల సంఘ జోనల్ కార్యదర్శి జి జవహర్లాల్, యూ ఎఫ్ బీ యూ కన్వీనర్ ఎస్ ఎస్ ప్రసాద్ సిబిఈ నాయకులు ఎం కిరణ్, కోఆర్డినేషన్ కమిటీ నాయకులు బి ఏడుకొండలు లింగంపల్లి గాంధీ, కనకారావు ప్రకాష్ కుమార్ వీరబాబు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర కీలకం

**– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దేశ సుస్థిర అభివృద్ధిలో సహకార సంస్థల పాత్ర కీలకమని, సహకార సంఘాల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం జరిగిన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రకటించిందన్నారు. జిల్లాలో 2025 సంవత్సరంలో నెలలవారీగా చేయవలసిన పనులపై కార్యాచరణ ప్రణాళిక రూపొంది ంచడం జరిగిందని, ప్రణాళిక ననుసరించి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సహకార శాఖాధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలలో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని,సహకార రంగ అభివృద్ధిలో మహిళా పొదుపు సంఘాల పాత్ర గురించి తెలియజేయాలన్నారు. మే నెలలో సహకార రంగాలలో సుపరిపాలనకు తీసుకోవలసిన చర్యలు గురించి సహకార సంఘాల సభ్యులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ నెలలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. జులై నెలలో జులై,5వ తేదీ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా ర్యాలీలు, మారథాన్ లు నిర్వహించాలన్నారు.ఆగష్టులో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సెప్టెంబర్‌లో పాఠశాలలు, కళాశాలల్లో సహకార వ్యవస్థ, దేశ అభివృద్ధిలో పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా సహకార శాఖాధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాష, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ సహకార సంవత్సరం థీమ్ లోగో ని కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు.

## రైతుల సొమ్ము దోచుకున్న వారి నుండి రికవరీ చేయాలి

**– అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం/ అమరావతి, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హాయంలో కోపరేటివ్ బ్యాంకులలో ఉన్న రైతుల ధాన్యం సొమ్మును త్రిసభ్య కమిటీ పేరుతో అప్పటి అధికారులు శాసనసభ్యులు దోచుకున్నారాని వారిపై కమిటీ వేసి సొమ్ము తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సాక్షిగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులు,ప్రభుత్వం సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేయగా వచ్చిన కమిషన్ 40 కోట్ల రూపాయలు అయితే ఆ నగదు రైతులకు డివిడెంట్ల రూపంలో చేరలేదని రైతు ఏంటా మరణం గానీ కష్టంగానే సంభవిస్తే ఆ నగదు వారికి ఇచ్చే విధంగా ఒక జీవో జారీ చేస్తే బాగుంటుందని అసెంబ్లీలో బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. కొట్లాది రూపాయల ప్రభుత్వం నుండి కమిషన్ వచ్చిన నగదు కూడా స్థానిక శాసనసభ్యులు అధికారులు సగం సగం పంచుకొని 50% మాత్రమే డిపాజిట్ చేసినట్లు చెప్పారు. కోరుమిల్లి సొసైటీలో 70 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని దర్శిపర్రు గ్రామంలో నేటికీ అవినీతిపై ఎంక్వయిరీ జరగలేదని త్వరితగతిన ఎంక్వయిరీ చేయాలని సూచించారు. రాజకీయ రాబందులు రైతులు సొమ్మును ఎలా అవినీతి చేశారో ఆ నగదు తిరిగి ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం రికవరీ చేయాలని అసెంబ్లీ సాక్షిగా బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు.

# గుబ్బల మంగమ్మని దర్శించుకున్న సినీ హీరో నితిన్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఏజెన్సీ మారుమూల ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాన్ని సినీ హీరో నితిన్ సోమవారం దర్శించుకున్నారు. తాడేపల్లిగూడెం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి గుబ్బల మంగమ్మ గుడికి మొక్కుబడి నిమిత్తం ఏర్పాటు చేసుకున్నారు. దీని నిమిత్తం సుబ్రహ్మణ్యం సినీ హీరో నితిన్ ని ఆహ్వానించడంతో ఆయన ఇక్కడికి వచ్చినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. అంతేకాకుండా ఈనెల 27వ తేదీన నితిన్ కొత్త సినిమా రిలీజ్ కాబోతుండడంతో ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. నితిన్ తో ఫోటోలు దిగేందుకు పలువురు పోటీపడ్డారు.

## ప్రెస్ క్లబ్ అదనపు భవనానికి శంకుస్థాపన



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు ప్రెస్ క్లబ్ అదనపు భవనానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ దంపతులు పూజ గావించారు,

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు శుభాకాంక్షలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** తాడేపల్లిలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు శాసనమండలి సభ్యునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో స్వయంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత కపర్థి

# మనమిత్ర వాట్సాప్ పౌర సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్న్యూస్ :** సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ ఎస్ సమావేశ మందిరంలో మనమిత్ర – ప్రజల చేతిలో ప్రభుత్వం సమాచారం గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు వివిధ సర్వీసులను వారి ఇంటి వద్దనే వాట్సప్ ద్వారా అందజేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనిలో భాగంగా మనమిత్ర వాట్సాప్ నెంబర్ 95523-00009తో తొలి విడతలో 161 సేవలను అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తదుపరి దశలో 360 సేవలకు విస్తరించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రధానంగా విద్యా సేవలలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు హాల్ టికెట్స్, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు హాల్ టికెట్స్ డౌన్లోడ్, దేవాలయ బుకింగ్ సేవలలో దేవాలయాల్లో దర్శనాలు, గదులు బుకింగ్‌తో పాటు దానాలకు సంబంధించిన సేవలు,ఫిర్యాదుల పరిష్కారణ సేవలలో ఫిర్యాదు స్థితి, ఫిర్యాదు అభిప్రాయం వివరాలు తెలుసుకునే అవకాశం,ఏపీఎస్ఆర్టీసీ సేవలలో బస్సు టికెట్స్ బుకింగ్ చేయడం, రద్దు చేయడం,ఎనర్జీ సేవలలో కరెంట్ బిల్లు చెల్లింపు, కొత్త కనెక్షన్ సర్వీసులు చేయుటకు, పురపాలక సేవలలో ట్రేడ్ లైసెన్స్‌ల జారీ,ఆస్తి పన్ను, కుళాయి చార్జీలు, తదితర పురపాలక సేవలు, రెవెన్యూ సేవలలో నీటి పన్ను, వ్యవసాయ ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం,ఓబిసి ధ్రువీకరణ పత్రం, ఆర్థికంగా బలహీన వర్గ ధ్రువీకరణ పత్రం తదితర సేవలను ఈ వాట్సప్ నెంబర్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి సి.హెచ్.అప్పారావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 6 కేంద్రాలలో 10 పరీక్షలు - ప్రశాంతంగా నిర్వహణ



**భీమడోలు,మేజర్న్యూస్:** భీమడోలు మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులతో కలిపి సోమవారం నిర్వహించిన పరీక్షకు 996 మంది హాజరు కావలసి ఉండగా , వీరిలో 969 మంది పరీక్షలకు హాజరయ్యారు. భీమడోలు శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కేంద్రంలో పరీక్షలకు హాజరైన ఒక మానసిక వికలాంగ విద్యార్థి సాంకేతిక పరమైన అంక్షలు కారణంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సదరు విద్యార్థి మాట్లాడలేని దివ్యాంగుల స్థాయిలో ఉన్న విద్యార్థి.. దీనితో తనకు పరీక్షలు రాసేందుకు అవసరమైన సహాయకురాలను తీసుకొని పరీక్షా కేంద్రానికి వచ్చారు. పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న పరిశీలకులు సహాయకురాలిని తనతో తీసుకువెళ్లేందుకు అనుమతులను నిరాకరించారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రం నిర్వాహకులు ఉన్నతాధికారులతో సంప్రదించారు. వారి సూచనల మేరకు పరీక్షను దివ్యాంగుడైన విద్యార్థిని నేరుగా రాసుకోవాలని సూచిస్తూ పరీక్షా కేంద్రంలోని అనుమతించారు. ఈ విషయమై పరీక్షా కేంద్రం పరిశీలకుని వివరణ కోరగా, పరీక్షలకు హాజరైన దివ్యాంగ విద్యార్థి తాను నోటితో చెప్పి తన సహాయకురాలితో పరీక్ష రాయించేందుకు అవకాశం లేనందున, సహాయకురాలిని నిరాకరించామని, సదరు విద్యార్థి నేరుగా పరీక్ష రాసుకునే అవకాశాన్ని ఏర్పాటు చేశామని వివరించారు.

## తాగునీటి సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఇరగవరం, మేజర్న్యూస్ :** వేసవిలో త్రాగునిటీ సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని రేలంగి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని అయన తనిఖీ చేశారు. పారిశుద్యం, డ్రైనేజి వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని చెప్పారు. ప్రజల సమస్యలపై ఎప్పటిప్పుడు సమీక్షించాలని చెప్పారు. రక్షిత మంచినీటి సరఫరాలో పంపులు, మోటార్లలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే సరిచేయించాలని సూచించారు. పన్నులు వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం పంచాయితీ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి సందర్భంగా వస్త్రాలు పంపిణీ



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్భ గూడెం సొసైటీ మాజీ చైర్మన్ కొల్లూరి రాంబాబు కుమారుడు కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు కొల్లూరి అబిమానులు జీలుగుమిల్లి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం మండలాలకు చెందిన యువకులు దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతిలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం కొల్లూరు గెస్ట్ హౌస్ వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ మరణం అనేది మనిషికి ఏదో ఒక రోజు ఉంటుందని ఆ మరణం మంచి మనుషులకు ఒక రోజు ముందుగా వస్తుందని ప్రసాద్ మరణం కుటుంబానికి తీరని లోటని తండ్రి కొల్లూరి రాంబాబు తన జీవితంలో అనేకమందికి సహాయం చేయడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేయడం కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి ఆర్థికంగా ఆదుకోవడం ఇవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు అభిమానులకు పిలిస్తే పలికే వ్యక్తిగా ముందుకు నడవడం నడిపించడం కొల్లూరి రాంబాబు కున్న మంచి లక్షణం అని, ఈరోజు తన కుమారుడు వర్ధంతి వేడుకలలో ఈ మూడు మండలాలలో ఉన్న యువకులకు వస్త్ర దానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని ప్రసాద్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం కొల్లూరి రాంబాబు కుటుంబ సభ్యులు సహచర నాయకుల సమక్షంలో వారి చేతుల మీదుగా టీ నర్సాపురం, జీలుగుమిల్లి జంగారెడ్డిగూడెం, మండలాలకు చెందిన పెండ్లి కానీ 150 మంది యువకులకు వస్త్ర దానం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల చౌదర్ రెడ్డి, పైడిమర్ల జగన్ మోహన్ రెడ్డి, దుర్గా రెడ్డి, కుమ్మరపల్లి ప్రకాశం, పిల్ల గొల్ల శ్రీను, డాక్టర్ చక్రవర్తి, నవాబ్ ఖాన్, గుర్రాల సురేష్, కొండపల్లి రామారావు, కొండపల్లి రమేష్, పోలవరం వైసీపీ నాయకులు నాగరాజు కొల్లూరు కుటుంబ సభ్యులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొని కొల్లూరు ప్రసాద్ కు ఘనంగా నివాళులర్పించారు.

## పిసా చట్టంపై శిక్షణ తరగతులు



**కుకునూర్. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన కుక్కునూరులో గతంలో పేసా చట్టంపై ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఎన్నికల్లో గెలుపొందిన వారికి రెండవ రోజు సోమవారం నాడు మండల కేంద్రంలో పిసా చట్టంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి నరసింహారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పిసా చట్టం చాలా విలువైనదని ఈ పీసా చట్టం 1996లో ఏర్పాటు చేయటం జరిగిందని కొన్ని వేల సంవత్సరాల నుండి అడవులలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న వారిని గిరిజనులు లేదా ఆదివాసీలు అని అంటారని రాజ్యాంగం ప్రకారం వారిని షెడ్యూల్డ్ ట్రైబ్ ఎస్టిగా రాష్ట్రపతి ప్రకటిస్తారని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలా ప్రకటించబడిన గిరిజన తెగలు సుమారు 34 ఉన్నాయని భారత రాజ్యాంగంలో ఐదు మరియు ఆరువ షెడ్యూల్‌లో వీటిని గుర్తించారని గిరిజనులు ఉండే ప్రాంతాలను షెడ్యూల్ ఏరియాలు అని అంటారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఏడుకొండలు మరియు ధర్మ గోవింద్ నాగబాబు వెలుగు ఏపీఎం భానుమతి గ్రామ మహిళ సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

### కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను పరామర్శించిన చాట్రాతి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆదివారం భీమవరంలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఇటీవల ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబుతో కలసి చాట్రాతి ప్రసాద్ కేంద్ర మంత్రి వర్మని పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### అర్జీలు త్వరగా పరిష్కరించాలి.. ఆర్డీవో దాసి రాజు



**నరసాపురం, మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న అర్జీలను సంబంధిత అధికారులుసకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆర్డీవో దాసిరాజు అధికారుల నాదేశించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులనుండి 40అర్జీలను స్వీకరిం చారు. మొగల్తూరు మండలం కొత్తోటకు చెందిన పడవల నారాయణరావు తమకుసంబంధించిన స్థలాన్ని ఆక్రమించేందుకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, చంపేస్తామని బెదిరిస్తు్న్నారని ఫిర్యాదు చేశారు. నారాయణరావు భార్య సత్యవతితో కలసి కొత్తోటలో ఉంటున్నామని తెలిపారు .తాను 2005 సంవత్సరంలో ఏనుగు శాంత కుమార్ వాళ్ల దగ్గరయ .0.06 సెంట్లు ఇంటి స్థలం కొని అందులో బిల్లింగ్ నిర్మించుకొని కాపురం చేయుచున్నామని తెలిపారు. నాకు ఒక కుమార్తె రమణ తన భర్తతో ఉత్తరాఖండ్‌లో ఉంటుందని తెలిపారు.

నా ఇంటికి దక్షిణ వైపు ఏనుగు శాంతకుమార్ తరచూ నాతో గొడవ పడుతూ ఉండేవాడు నేను నా ఇంటి దక్షిణ వైపు ప్రహరీ గోడ కట్టుకోవాలని ఉద్దేశం కలిగి ప్రహరీ గోడను కట్టుకోవాలని ప్రయత్నించు చుండగా ఏనుగు శాంత కుమార్, ఏనుగు చలపతి,ఏనుగు చక్రపాణి, బావిశెట్టి మహేష్, శాంతకుమారి మనవడు, బావిశెట్టి సత్యవతి, ఏనుగు పద్మావతి,ఏనుగు వెంకట లక్ష్మి అని వారు అడ్డుపడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# రాజన్న రాజ్యం తీసుకువస్తాము

**వై ఎస్.షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తాము**



**కైకలూరు, మేజర్ న్యూస్,** కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి నియోజకవర్గ సమస్యలపై ఉద్యమించాలని కైకలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొద్దు నోబుల్ అన్నారు. సోమవారం ఆయన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఏపీ చైర్మన్( ఓ బి సి ) నాయకుడు నాగరాజు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో లక్షకు పైబడి బిసి, ఎస్సి, మైనార్టీలు ఉన్నారు. దీనిని ఆసరాగా తీసుకొని అగ్రవర్ణాల వారు కులాలు మతాలు విడగొట్టి వారి చేతిలో పెట్టుకుంటూ ఆటలాడిస్తున్నారు మండిపడ్డారు. అణగారిన వర్గాలను అణిచివేస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో బొద్దు నోబుల్ ఆధ్వర్యంలో షర్మిల నాయకత్వంలో ఉద్యమ కార్యాచరణ నిర్వహిస్తామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో కొల్లేరు లోని వందల వేల ఎకరాల అక్రమంగా చేపల చెరువులు తవటంతో వందల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. గత ఎన్నికల ముందు కూటమి నాయకులు కొల్లేరును పరిరక్షించి వైసిపి ప్రభుత్వం ఏదైతే దండుకొందు వాటిని వెనక్కి లాక్కుని తిరిగి గ్రామాల్లో ఉన్న రైతులకు అప్పగిస్తామని చెప్పి తిరిగి అధికారంలోకి వచ్చినాక ఏదైతే వైసీపీ హయాంలో తప్పు జరిగిందో అదే విధంగా కూటమి నాయకులు కూడా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో కొల్లేరు ప్రజలకు న్యాయం చేసే విధంగా జలగం వెంగళరావు ఇచ్చిన సొసైటీలను కాపాడే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. బొద్దు నోబుల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్ళాలి అనే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యంగా అణగారిన వర్గాలు ఎంతోమంది ఆర్థికంగా వెనకబడిపోయారని కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం చేసి వారికి పరిపుష్టిని తీసుకొచ్చే దానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదా పద్మారావు, కట్ట నాగరాజు గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో కూడా పన్నులు కట్టవచ్చు - కమీషనర్ అంజయ్య



**నర్సాపురం, మేజర్ న్యూస్** :2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలను చెల్లించేందుకు నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉన్నందున పన్ను చెల్లింపుదార్లకు వీలుగా ఆదివారం సెలవు రోజులలో కూడ క్యాష్ కౌంటర్లు యథావిధిగా పని చేస్తాయని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. సోమవారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నులు చెల్లింపునకు మున్సిపల్ ఆఫీస్ క్యాష్ కౌంటర్లు యథావిధిగా పనిచేస్తాయన్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి సకాలంలో పన్నులు చెల్లించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్ ఐ అడబాల నానాజీ,మున్సిపల్,సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## స్కూల్ స్వీపర్లు,శానిటేషన్ వర్కర్లకు రూ.15వేలు ఇవ్వాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్కూల్ స్వీపర్లు, స్కూలు శానిటేషన్ వర్కర్లు కు జీ .వో నెంబర్ 7 ప్రకారం కనీస వేతనం 15వేల రూపాయలు ఇవ్వాలని, నెలనెలా సకాలంలో జీతాలు ఇవ్వాలని, స్కూలు స్వీపర్లకు యూనిఫారం,గ్రూప్ ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ లు అమలు చేయాలని కోరుతూ స్కూలు శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. స్కూలు శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.దుర్గ కార్యదర్శి కె.విజయలక్ష్మి నాయకులు ఎన్.విజయలక్ష్మి, పి.రమణమ్మ తదితరులు మాట్లాడారు. స్కూల్ శానిటేషన్ వర్కర్స్‌కి సరైన రక్షణ లేదని, సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని, నాలుగైదు మాసాలకు ఒకసారి జీతాలు చెల్లిస్తున్నారని,జీవో ప్రకారం జీతాలు ఇవ్వకపోవడం వలన అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 7 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు.

ఈ కార్యక్రమానికి గౌస్య,సబేర,కృష్ణవేణి, రమణమ్మ, సోనీ, ముత్తమ్మ దీవెనమ్మ, ధనలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు. ఇంకా ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు బి.సోమయ్య, ఎం.దుర్గా రావులు పాల్గొని తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు, వేలూరుపాడు, ముదినేపల్లి, పెదపాడు మండలాలకు చెందిన స్కూల్ స్వీపర్లు, స్కూల్ శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

## 'దేశం' నేత నాయుడుతో జనసేన నేత పోలిశెట్టి సమావేశం



**నరసాపురం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుతో జనసేన నేత పోలిశెట్టి శ్రీనివాస్ సమావేశమయ్యారు. సోమవారం పట్టణంలోని నాయుడు నివాసానికి చేరుకొని కొద్దిసేపు ముచ్చటించారు. వీరు ఇరువురు నియోజకవర్గంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలపై చర్చించుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాన్ని ఇరువురు చర్చించారు. గత వైసిపి పాలన కంటే ప్రస్తుతం వంద రెట్లు అభివృద్ధి సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించి ముందుకు వెళ్తున్నారని అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా పార్టీల కలయిక రాష్ట్రంలో పెను మార్పులు తీసుకువచ్చిందని అభిప్రాయపడ్డారు.

కొవ్వలి ఫౌండేషన్ ద్వారా నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలను పోలిశెట్టి శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు. తన స్వగ్రామం కొప్పురులో స్మశాన వాటికి అభివృద్ధి, కళ్యాణ మండప నిర్మాణం, ఇతర సేవా కార్యక్రమాలను నాయుడుకు శ్రీనివాస్ వివరించారు. యువ నాయకుల ఇద్దరు కలయిక చర్చనీయాంశంగా మారింది.

## ప్రజాహితమే తన అభిమతం : ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజాహిత నిర్ణయాలే మైలురాళ్ళుగానెంచి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం ప్రజా వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజాహితమే తన అభిమతంగా ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి నూతన బాటలు వేస్తున్నామన్నారు. దీంతో అనేక మంది ప్రజలు కూటమి ప్రభుత్వం తీసుకుంటోన్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఇదేస్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని మేలుకారక నిర్ణయాలను అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. మరోపక్క ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు చిరంజీవి, త్రిపర్ణ రాజేష్, మారం అను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి : అదనపు ఎస్పి ఆదేశం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలుపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ 'ప్రజలు తమ సమస్యలను పోలీసు శాఖకు స్వేచ్ఛగా తెలియజేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. ఫిర్యాదులపై వేగంగా విచారణ జరిపి,చట్టపరంగా న్యాయం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. మొత్తం 54 ఫిర్యాదులు అందాయి. వాటి గురించి జిల్లా అదనపు ఎస్పీ స్వయంగా ఫిర్యాదిదారులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీలు, పోలీసు విచారణకు సంబంధించిన సమస్యలు మొదలైనవి వచ్చాయి.ఈ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులను తక్షణమే స్పందించి, త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా అదనపు ఎస్పీ ఆదేశించారు.

## ఆసుపత్రి కమిటీ సభ్యుని అభినందించిన ప్రముఖులు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యునిగా నియమితులైన ప్రముఖ వైద్యులు మాదంశెట్టి కోటేశ్వరరావును ఏఎంసీ మాజీ చైర్మన్లు దొండపాటి స్వాములు, రాధాకృష్ణ అభినందించారు. సోమవారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అభివృద్ధి - ప్రతి జీవితానికి ప్రగతి

## - పి-4 పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఏలూరు,మేజర్ న్యూస్ : జీరో పావర్టీ పి-4 గోడపత్రికను సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర - 2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పి-4 విధానం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పీ4 విధానంలో ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటి అభివృద్ధి, ప్రతి గ్రామానికి ప్రగతి కల్పనకు సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి టాప్ 10 శాతం తెలుగు ప్రవాసులను, అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినట్లు చెప్పారు. ఇందుకోసం ఈనెల 25వ తేదీలోపు %https://swarnandhra. ap.gov.in/p% వెబ్ సైట్లో ప్రజలు తమ విలువైన అభిప్రాయాలు తెలుపవచ్చున్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, సిపివో వాసుదేవరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, ఎస్ఓ జె.రాజశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కనీస వేతనం,ఉద్యోగ భద్రత కల్పించాలి

## - ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ యూనియన్ ధర్నా



భీమవరం,మేజర్ న్యూస్ : డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి కేడర్ ప్రకటించాలని ప్రభుత్వ కాంట్రాక్ట్ పద్ధతిలోకి మారుస్తూ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పని చేస్తుందా క్షేత్ర సిబ్బంది సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా డా.ఎన్.టి.ఆర్.వైద్య సేవా పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ లెవల్ సిబ్బందికి మినిమమ్ స్కేల్, కేడర్, ఉద్యోగ భద్రత అమలుకావడం లేదని. కీలకమైన వైద్య సేవలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్న తాము తమ న్యాయమైన కోరికలకు సంబంధించి అధికారులను చాలాసార్లు కలిసి విజ్ఞప్తులు చేశామని. కాని నేటి వరకు ఏమి తమ కోరికలు అంగీకరించడం గాని సమస్యలు పరిష్కరించడం గాని చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10,17,24 తేదీలలో శాంతియుత నిరసన తెలియజేయాలని కార్యాచరణ రూపొందించుకున్నారు. టీమ్ లీడర్స్ కు సమాన అర్హతకలిగిన కేడర్, జిల్లా మేనేజర్లకు డి.వై.ఇ.ఓ.కేడర్ అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఉద్యోగి చనిపోయిన కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్ గ్రేషియో,రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ కల్పించాలని,డాక్టర్ ఎన్.టి.ఆర్. సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ముదినేపల్లిలో ప్రశాంతంగా ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు





ముదినేపల్లి,మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు ముదినేపల్లి మండలంలో తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి. ముదినేపల్లి మండలంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముదినేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో 193 మంది విద్యార్థులకు గాను 193 మంది హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 191 మందికి గాను 189 మంది విద్యార్థులు , సహాయమాత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 106 మంది గాను 105 మంది విద్యార్థులు , పెదగొన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 142 మందికి గాను 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలంలో 4 కేంద్రాలలో 632 మందికి గాను 627 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 5 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ కె నరేష్ కుమార్ వివరించారు.

# లోటుపాట్లకు తావు లేకుండా 10 పరీక్షల నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం,మేజర్ న్యూస్ : పదోతరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పట్టణంలోని శ్రీ చింతలపాటి బాపిరాజు స్మారకోత్సవ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తొలుత తరగతి గదులను పరిశీలించి, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో వెలుతురుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు వ్రాసేటప్పుడు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండదా ప్రశాంతముగా ఉండాలని, అప్పుడే పరీక్షలు బాగా రాయగలుగుతారని సూచించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శించారు. అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 128 పరీక్షా కేంద్రాలలో 24,393 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు నేటి నుండి హాజరు అవుతున్నారు. మార్చి 17న జరిగిన ప్రథమ భాషతెలుగు పరీక్షకు 22,692 మంది విద్యార్థులకు గాను 22091 మంది విద్యార్థులు హాజరు కాగా 601 మంది విద్యార్థులు గైర్హాజరైనారనీ,హాజరు 97.35శాతంగా ఉందన్నారు. అలాగే హిందీ పరీక్షకు ఇద్దరు విద్యార్థులకు గాను నూరు శాతం హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెం.08816-297200కు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కాల్ చేయవచ్చునని తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, డిపార్ట్మెంట్ అధికారి ఐ.వి.ఆర్ మోహన్ రావు, చీఫ్ సూపరింటెండెంట్ జె.సీతారామ మూర్తి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# కౌలు రైతులను ఆదుకోండి

## - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్



ఏలూరు,మేజర్ న్యూస్ : కౌలు రైతులకు హామీలేని పంట రుణాలను అందజేసి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యలకు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి దేగా ప్రభాకర్ మాట్లాడుతూ కౌలు రైతుల రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలన్నారు. యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు,జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వాస్తవ కౌలు దారులను గుర్తించి గుర్తింపు కార్డులు తక్షణం అందజేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు తక్షణమే రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించాలని, కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ,సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, కూచిపూడి నాగేశ్వరరావు తక్కెళ్ళ పాటి ప్రసాద్,కారం దారయ్య, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సులో యువతకు ఉచిత శిక్షణ

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్స్ క్రింద హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదోతరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని,చివరి తేదీ ఈ నెల 22 తెలిపారు. వివరాలకు: 9493482414 నెంబర్ ను సంప్రదించ వచ్చున్నారు.

## మినుములు, పెసలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- వివరాల కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీకాంత్ నెంబర్: 9100955934**

**- కంట్రోల్ రూమ్ నెంబర్: 7702003584**



ఏలూరు,మేజర్ న్యూస్ : ఎ.పి. మార్క్ ఫెడ్ ,నాఫెడ్ అధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో మినుములు, పెసలు (అపరాలు) కొనుగోలు కేంద్రాలు నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెసలు కొరకు పెదపాడు, వట్లూరు, డిసిఎంఎస్ ఏలూరు, జాలిపూడి, దెందులూరు సొసైటీలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.మినుములు కొరకు లింగాల, దేవపూడి, తామరకొల్లు, డిసిఎంఎస్ ఏలూరు, దెందులూరు, డిసిఎంఎస్ అప్పన్నవీడు, పెదపాడు, వెంకటాపురం సొసైటీలలో కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.సిఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు కూడా తమకు కేటాయించిన తేది ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి తమ పంటను విక్రయించు కోవచ్చున్నారు.క్వింటా ప్రభుత్వం మద్దతు ధర పెసలు రూ.8,682 మినుములు రూ.7,400 కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు కలిగిన పెసలు,మినుములు మాత్రమే కొనుగోళ్ళు నగదు రైతు బ్యాంకు ఖాతాకు నేరుగా చెల్లిస్తామన్నారు.వివరాల కొరకు సంప్రదించవలసిన నంబర్లు: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీకాంత్, నెంబర్: 9100955934, కంట్రోల్ రూమ్ నెంబర్: 7702003584, నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.